

## రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద స్వామితో జగ్గారెడ్డి!

- రాంనగర్ రామ్ మందిర్లో ఆశ్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష, సూచనలు
- త్వరితగతిన ఆశ్రమానికి సంబంధించిన పనులు పూర్తి చేయాలని ఆదేశం

సంగారెడ్డి , నవంబర్ 3 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-




మంగళవారం 4 నవంబర్ 2025 | పేజీలు : 10





### కాలనీ అభివృద్ధికి ప్రణాళికతో ముందుకు..

**పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్.**

కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందడానికి పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు రాష్ట్ర మంత్రులు సహకారంతో కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## కొల్లూరు టు బిహెచ్కె కాలనీ రాష్ట్రానికే

# ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

- విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య సౌకర్యాల కల్పనకు మొదటి ప్రాధాన్యం
- సంక్రాంతి నాటికి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభం
- దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి
- తొందరపడి 2 బిహెచ్కె ఇల్లు లబ్ధిదారులు అమ్ముకోవద్దు
- గౌతమ్, గృహ నిర్మాణ శాఖ ఎండి
- పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్
- కొల్లూరు టు బిహెచ్కె కాలనీ అభివృద్ధికి పటిష్టమైన ప్రణాళిక


**సంగారెడ్డి, నవంబర్ 3, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** : కొల్లూరు కాలనీ ని తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శవంతమైన కాలనీగా రూపొంది ంచడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధ్యక్షతన కొల్లూరు టు బిహెచ్కె కాలనీలో వి ఎస్ టి కంపెనీ సి ఎస్ ఆర్ నిధులు రూ.8 కోట్లతో నిర్మించనున్న 60 గదుల పాఠశాల, డైనింగ్ హాల్, అంగన్వాడి కేంద్రం నిర్మాణం పనులకు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భముగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ , సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ... కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ భవిష్యత్తులో ఎంతగానో అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. సుమారు 15 వేల కుటుంబాలకు చెందిన లక్షమంది ప్రజలు టు బిహెచ్కె కాలనీలో నివాస ఉండేందుకు విలుగా కాలనీలో అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అన్నారు. కాలనీలో ప్రహరీ గోడ నిర్మాణం క్రీడా మైదానం ఏర్పాటు కు త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. కాలనీ నుండి నాంపల్లి చార్మినార్ హైదరాబాద్ వైపు బస్సులు సౌకర్యం లేదని కాలనీవాసులు తెలపడంతో నాలుగు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. కాలనీలో రూ 8 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పాఠశాల భవన నిర్మాణానికి వి ఎస్ టి కంపెనీ ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈనెల 10 నుంచి సన్నబియ్యం అందేలా చర్యలు చేపట్టాలని ,పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేస్తామని దీనికోసం తమ హౌసింగ్ శాఖకు చెందిన భవనాన్ని పోలీసు శాఖకు ఇస్తామని పేర్కొన్నారు .ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులను మంత్రి అభినందించారు. వారం రోజులలో కాలనీలో పోలీసు పోస్టు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు పనిచేయని సీసీ కెమెరాలు వెంటనే మనుమతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నదని అన్నారు. ప్రత్యేక కమ్యూనిటీలకు చెందిన కుటుంబాల చెందిన సుమారు లక్ష మంది ప్రజలు కాలనీలో నివాసం ఉంటున్నారని కాలనీలో నివాసం ఉండే వారికి విద్య వైద్య పరంగా అన్ని రకాల సేవలు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. మీ ఇంటి ముంగిట్లోనే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. సంక్రాతి కి కాలనీలో ఆరు పడకగదుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు.

### తొందరపడి లబ్ధిదారులు ఇల్లు అమ్ముకోవద్దు : గౌతమ్ గృహ నిర్మాణ శాఖ ఎండి.

టు బి ఎస్ కే కాలనీలో ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు తొందరపడి తమ ఇండ్లను అమ్ముకోవద్దని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ అన్నారు. తొందరపడి లబ్ధిదారులు తక్కువ ధరకు తమ ఇండ్లను అమ్ముకుంటే భవిష్యత్తులో ఈ కాలనీ అభివృద్ధి చెందుతుందన్నారు. కాలనీలో ప్రభుత్వపరంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చు చేయడానికి వెనుకడుగు వేయడం లేదన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు కాలనీ నుండి హైదరాబాదులోని అన్ని ప్రాంతాలకు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీస్ లు నడపడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి తెలిపారు.

## యువ కానిస్టేబుల్ ఆత్మహత్య. ఆన్లైన్ గేమ్ అప్పుల విధింపులతో?

### విచారణకు ఆదేశాలు ఇచ్చిన ఎస్పీ పంకజ్ పరితోష్



కల్హే ర్.. 3. అక్టోబర్ట ప్రజా జ్యోతి. సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హే ర్ గ్రామానికి చెందిన నవ యువకుడు 23వ బ్యాచ్ కు చెందిన కొౌరి సందీప్ వృత్తిరీత్యా కానిస్టేబుల్ ఉద్యోగాన్ని నిర్వహిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మహబూబ్ సాగర్ కట్టపై తన సర్వీస్ రివాల్వర్ తో తనకు తానుగా కణతపై కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. గత కొన్ని రోజుల నుంచి ఆన్లైన్లో సంబంధించిన అప్పుల వారు వేధింపుల వలన ఆత్మహత్య చేసుకున్నట్లు బందు వర్గాలు చెప్తున్నారు. ఉన్నంత అధికారులు చెబుతున్న సమాచారం. కోటరీ సందీప్ వార్తతో పోలీస్ వర్గాల్లో అనిశ్చిత వాతావరణం నెలకొంది. ఆత్మహత్య సంఘటన వివరాలను సంగారెడ్డి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పంకజ్ పరితోష్ సంఘటన వివరాలపై పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. పలు కోణాలతో దర్యాప్తు చేసి విచారణకు ఆదేశలు ఇచ్చారు.

# బీరంగూడలో అయ్యప్ప స్వామి దేవాలయం కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో ఆలయ నిర్మాణం

### -భూమి పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి.



పటాన్ చెరు/ప్రజాజ్యోతి అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం గుట్ట పైన ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించబోతున్నట్లు పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అయ్యప్ప భక్తుల సమక్షంలో వేద పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య ఎమ్మెల్యే భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంగా సొంత నిధులతో 200 కు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులందరూ విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, సీఐ నరేష్, అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కారుది విద్యారంగంపై సవతితల్లి ప్రేమ





**లి విద్యార్థులు రోడ్లపై ధర్నాలు చేస్తుంటే చోద్యం చూస్తున్న చేతకాని ప్రభుత్వం**

**- ప్రభుత్వ వైఖరి దున్నపోతు మీద వాన పడినట్లుగా ఉంది**

**- ఫీజు రీయింబర్స్ మెంట్ అందక విద్యార్థులు అరిగోష పడుతున్నరు**

**- ధర్నాలు, రాస్తారోకోలు చేసినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదు**

**- నిధులు విడుదల చేయకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం**

**- వట్పల్లిలో రాస్తారోకో సందర్భంగా ఎబివిపి కన్వీనర్ సాయి క్రిష్ణ**

**అందోలు, నవంబర్03, (ప్రజాజ్యోతి):** విద్యార్థులు రోడ్లపై ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని, ప్రభుత్వ వైఖరి దున్నపోతు మీద వాన పడినట్లుగా ఉందని ఏబీవీపీ కన్వీనర్ సాయి కృష్ణ ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం వట్పల్లి మండలంలోని ప్రధాన కూడలిలో విద్యార్థులు రాస్తారోకో, ధర్నా చేసారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సాయి కృష్ణ మాట్లాడుతూ..విద్యారంగంలో మంచి మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ప్రభుత్వం గత సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7శాతం నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాలు సైతం వాటి బడ్జెట్లో 12-13శాతం నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 90శాతం మంది విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ వంటి బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని, వారందరూ కూడా ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ అందక విద్యార్థులు అరిగోష పడుతూ రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేసినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం సుమారు 8,800 కోట్ల రూపాయలు పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని వాపోయారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజు వసూలు చేస్తున్నాయని, ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారని, విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని నిధులు మంజూరు చేయడంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఫీజుల చెల్లింపు విషయంలో ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయని, దీంతో విద్యార్థులు చదువు పరంగా ఎంతగానో నష్టపోతారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలందరూ ఈ స్కాలర్షిప్ ల విషయంలో వెంటనే స్పందించి బకాయిలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని, అసెంబ్లీని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు.

## విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సమావేశం అధ్యక్షులు గడ్డం జనార్దన్



**జహీరాబాద్, నవంబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )** ఆదివారం రోజు ఉదయం 11 గంటలకు తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం జహీరాబాద్ శాఖ సమావేశం అధ్యక్షులు గడ్డం జనార్దన్ అధ్యక్షతన జరిగింది. గోడ పత్రిక ఆవిష్కరణ చెయడం జరిగింది. విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలు, డిఏ, పిఆర్సి, హెల్త్ కార్డులు ఇవ్వలాని ఈ ధర్నా కార్యక్రమాన్ని తేదీ 7.11.2025 శుక్రవారం ఉదయం 11గం నుండి మధ్యాహ్నం 2 గంలవరకు ఇందిరా పార్కు వద్ద విశ్రాంత ఉద్యోగుల నిరసన దిక్ష, ధర్నా కార్యక్రమంలో అందరు విశ్రాంత ఉద్యోగులందరు పాల్గోని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెల్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నారాయణ రెడ్డి, బస్వరాజు, రాజేందర్ రావు, కౌలస్ ప్రబాకర్, అజీమ్, కౌలస్ రాజేశేఖర్, నర్సింగ్ రావు, యాకూబ్ అలి, మహబుబ్ గౌరి, సైఫోద్దిన్, రమేష్ బాబు, దుర్గయ్య, మల్లేశం, రాందాస్, బాగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకే ఓటేద్దాం

### మాగంటి సునీత గోపినాథ్ ని గెలిపిద్దాం


### రహ్మత్ నగర్ డివిజన్ శ్రీ రామ్ నాగర్ లో ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, నవంబర్ 03( ప్రజా జ్యోతి న్యూస్ )** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో నియోజక వర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ తో కలిసి రహమత్ నగర్ డివిజన్ గడప గడపకు తిరుగుతూ బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గంగా నగర్ 110, 151 బూత్ లలో ప్రచారం నిర్వహించిన శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుకు స్పందన

**జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి.. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



సంగారెడ్డి , నవంబర్ 3, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 32 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి ,పెట్టి పరిష్కార ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , డి.ఆర్.ఓ పద్మజ రాణి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**సమస్య పరిష్కారానికి చొరవ చూపని అందోల్ ఎమ్మార్వో**

**అందోలు, నవంబర్03, (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రాల్లో ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం చేపట్టారు. అయితే ప్రజా సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాల్సిన అందోలు ఎమ్మార్వో కార్యాలయంలో జరిగే ప్రజావాణి నామమాత్రంగా కొసాగుతోందని ప్రజలు వాపోతున్నారు. ప్రజా సమస్యలకు సంబంధించి వినతులు వచ్చినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. సమస్యల పరిష్కారానికి ఏమాత్రం చొరవ తీసుకోవడం లేదు అంటూ విమర్శిస్తున్నారు. అన్నా సాగర్ నుండి దానం పల్లి వరకు గల జాతీయ రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగి రోడ్డు పైకి విస్తరించి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేస్తూ గత అక్టోబరు నెల 13 వ తేదీన పరిసర గ్రామాల ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తు చేయగా.. వెంటనే స్పందించి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడిన ఎమ్మార్వో ఆ తరువాత ఆ విషయాన్ని పక్కన పెట్టేసారు. ప్రజావాణిలో దరఖాస్తు చేసినా కూడా సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల వాహనదారులు పెదవి విరుస్తున్నారు. నామమాత్రంగా ప్రజావాణి నడిపిస్తుండడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. సమస్య పరిష్కారం అవుతుందని ఎంతో ఆశతో ప్రజావాణి కి వచ్చే వారికి చివరకు నిరాశే మిగులుతుందని, ప్రజా సమస్యల పట్ల పట్టింపులేని ప్రజావాణి నిర్వహించడం వలన ఉపయోగం ఏమిటని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.



# ప్రజాసమస్యల పరిష్కారానికై గ్రీవెన్స్ డే/ ప్రజావాణి కార్యక్రమం..

### ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ..

### ఫిర్యాది సమస్యల సత్వరపరిష్కారానికి కృషి చేయండి..! యస్.హెచ్.ఓలకు ఫోన్ ద్వారా సూచనలు..

**జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్**



సంగారెడ్డి , నవంబర్ 3, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే/ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాది సమస్యను ఓపికగా విని, సమస్య జాప్యానికి గల కారణాల గురించి సంబంధిత ఎస్.హెచ్.ఓ లకు ఫోన్ ద్వారా మాట్లాడి.. తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, ప్రతి కేసును పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేసినప్పుడే ప్రజలకు పోలీసులపై నమ్మకం కలుగుతుందన్నారు. జిల్లా ప్రజలు.. తమ సమస్యలకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి పైరవీలకు తావు లేకుండా, స్వచ్ఛందంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా వచ్చిన ఫిర్యాదుల స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ.., ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎస్పీ గారు అన్నారు.

# విద్యార్థులకు సులభ బోధన కొరకు రూమ్ టు రీడ్



**సిర్గాపూర్ నవంబర్ 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతితో "రూమ్ టు రీడ్" అనే స్వచ్ఛంద సంస్థ వారు ఏర్పాటు చేసిన సులభ బోధన కార్యక్రమం వాసర్, సిర్గాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రారంభం కానున్నది. ఒక గదికి ప్రత్యేకంగా రంగులు వేసి, రంగు రంగుల బొమ్మలతో ఇంపుగా పిల్లలు చూడగానే ఆకర్షింపబడే విధంగా తీర్చి దిద్ది, అలకరించి, అక్కడ వారు కూర్చునుటకు ఫర్నిచర్, లైబ్రరీ బుక్స్ పెట్టుటకు బీరువాలు అన్ని సమకూర్చ బడినాయి. సంస్థ నిర్వాహకులు రాజు స్పందించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. త్వరలో ప్రారంభించి అందుబాటులోనికి తెస్తామని అన్నారు. మొత్తానికి ఈ కార్యక్రమం పిల్లలకు చదువు పట్ల గొప్ప వరంగా ఉంటుందని ఎంఈవో నాగారం శ్రీనివాస్ అన్నారు.

## రైతులకు లబ్ధి చేకూరేలా ధాన్యం కొనుగోలు జరపాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 3 రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని, అధికారులు రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలో నాగసానిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి ,రైతులకు మద్దతు ధర చెల్లించి ,రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.నేటికి 26,391 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయిందన్నారు వర్షాల నేపథ్యంలో కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు వంటి అవసరమైన సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తాసిల్దార్ కృష్ణ ఆర్ ఐ శ్రీహరి సిబ్బంది పాల్గొన్నారు.

## వాసర్ పాఠశాలను సందర్శించిన ఎంఈవో



సిర్గాపూర్ నవంబర్ 03(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో నాగారం శ్రీనివాస్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ బోధన విధానంను పరిశించి, పిల్లల ప్రగతిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. చదవడం, రాయడం, గణితం విద్యార్థులకు ఎలా అమలు అవుతున్నదానిని పరిశీలించారు. అనంతరం ఎండిఎం వారితో మాట్లాడి, మెను ప్రకారం భోజనం వడ్డించాలని, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు పెట్టాలని, రుచి మరియు శుచితో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచనలు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగ్రామ్, ఉపాధ్యాయురాలు స్వరూప, సీఆర్పి శివ కుమార్ లు పర్యవేక్షణ లో వెంట ఉన్నారు.

## గుర్తుతెలియని బిక్షగాడు చికిత్స పొందుతూ మృతి

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మునిదేనుపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని మృతదేహం గుర్తించబడింది. సోమవారం ఓ ప్రకటనలో ఎస్సై సోమేశ్వరి మాట్లాడుతూ గుర్తుతెలియని మగ వ్యక్తి అందజ 35-40 సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుందని ఈ వ్యక్తి మునిదేవునిపల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రక్కన పడి వున్నాడన్నారు.ఆ వ్యక్తి బిచ్చమెత్తుకుని తింటు రోడ్డు ప్రక్కలనే పడుకునేవాడని గత మూడు రోజుల నుండి ఏమి తినకుండా రోడ్డు పక్కలనే కదలలేని స్థితి లో పడి వున్నాడు ఆదివారం రాత్రి 7 గంటలకు సమాచారము తెలియగా ఆతన్ని సంగారెడ్డిలోని ప్రభుత్వ అసుపత్రిలో చెర్పించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 11 గంటలకు చనిపోయాడని తెలిపారు ఈ వ్యక్తి ఆచూకీ తెలిసినవారు కొండాపూర్ పోలీస్ స్టేషన్, ఫోన్ నంబర్లకు 8712656748, 8712656722 సమాచారం ఇవ్వగలరని అన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం నిరుపేదలకు వరం

- చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజ్
- 69మంది లబ్ధిదారులకు రూ.26.45 లక్షల చెక్కుల పంపిణీ




**అందోలు, నవంబర్03, (ప్రజాజ్యోతి):** వైద్య పరమైన ఆర్థిక ఇబ్బందుల్లో నిరుపేదలను ఆదుకునేందుకు సీఎం సహాయనిధి గొప్ప వరమని ఆందోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజ్ అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 69 మంది లబ్ధిదారులకు రూ.26.45 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అందోలు మండల అధ్యక్షులు శివరాజ్ మాట్లాడుతూ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి రాని వైద్య ఖర్చులనుండి నిరుపేదలను ఆదుకోవడానికి సీఎం సహాయనిధి కింద ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని అన్నారు. నిరుపేదలను ఆదుకునే విషయంలో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకొని దరఖాస్తుదారులందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారని, సంగారెడ్డి లోని మంత్రి స్వగృహంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి సీఎం సహాయనిది ఎంతగానో సహాయకారిగా ఉంటుందని ప్రభుత్వం అందించే ఈ సదుపాయాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజాగౌడ్, మైనార్టీ నాయకులు గౌర్ అలీ, మాజీ ఎంపిటిసి బాలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## సదరు ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు: డా. సిద్దం.ఉజ్వల్‌రెడ్డి



**జహీరాబాద్, నవంబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజక వర్గ పట్టణంలో ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదరు ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.సిద్దం.ఉజ్వల్‌రెడ్డి పాల్గొన్నారు. వారికి యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది జహీరాబాద్ పట్టణంలో యాదవ సోదరులు సదరు ఉత్సవాలు నిర్వహించడం ఆనంద దాయకమన్నారు. సదర్ ఉత్సవాలు మన సాంస్కృతిక వైభవానికి, ప్రజల ఐక్యతకు ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి,యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ నథానెయల్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఇమామ్ పటేల్, అరుణ్‌కుమార్, పాండు యాదవ్, సాయి యాదవ్, పవన్ యాదవ్ మరియు యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక సోమవారం సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు



**అందోలు, నవంబర్03, (ప్రజాజ్యోతి):** ఆందోల్ మండల పరిధిలోని కన్సాన్ పల్లి గ్రామంలో గల పురాతన శివాలయంలో కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో అందోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాంబాబు పాల్గొన్నారు. పూజారి ఆనంద్ శర్మ వేదమంత్రాల నడుమ ముక్కంటి ప్రతిమకు పంచామృతాలతో అభిషేకం క్రతువు ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, గ్రామస్తులతో ముచ్చటించారు. గత కొన్ని సంవత్సరాలుగా తాను ప్రతీ సంవత్సరం ఆలయానికి వచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. పురాతన శివాలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, ఇక్కడ కొలువైన శివ లింగం ఎంతో మహిమాన్విత మైనదని, మానసిక ప్రశాంతత కోసం తాను తరచూ ఆలయాన్ని సందర్శించి శివయ్య సన్నిధిలో సమయం గడపడం తనకు పరిపాటిగా మారిందన్నారు. కార్తీక సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది.

# రాష్ట్ర బిజెపి పిలుపు మేరకు సీఎం రేవంత్ రెడ్డి పై నిరసన

## బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలో గల మల్కాపూర్ చౌరస్తాలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కొండాపూర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భారత సైన్యం సాధించిన విజయాన్ని అవమానిస్తూ మాట్లాడిన మాటలకు నిరసన చేపట్టారు. ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ ను అన్ని విధాలుగా నష్టం చేసి మన భారత సైన్యం విజయం సాధిస్తే ఒక వర్గం ఓట్ల కోసం భారత ఆర్మీ ని అవమానించి మాట్లాడటం అంటే ఇది దేశాన్ని అవనించడమే, ఆపరేషన్ సింధూర్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాజకీయ పార్టీ ల పార్లమెంట్ సభ్యులను విదేశాలకు పంపి ఆపరేషన్ సింధూర్ తో సాధించిన విజయాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేశారు.ఈ యొక్క కమిటీ సభ్యులలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు శశి తరూర్ లాంటి సీనియర్ నాయకులు కూడా పాల్గొన్నారు.ఈ విషయం కూడా ముఖ్యమంత్రి గారికి తెలియదా అని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అమ్రాది యెల్లయ్య,జిల్లా నాయకులు గొల్ల మల్లేశం,జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శివ, సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్,మల్ల రెడ్డి,శ్రీనివాస్,హరికృష్ణ గౌడ్,సూర్య నాయక్,వెంకట్ రెడ్డి,మహేష్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

### పలు సమస్యలు పరిష్కరించాలని ఎంపీకి వినతి

## వెల్దుర్తి నుండి మెదక్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**వెల్దుర్తి ప్రజాజ్యోతి నవంబర్ 03** మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావును సోమవారం ఆయన నివాసంలో వెల్దుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు కలిసి, వెల్దుర్తి మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని,వెల్దుర్తి మండలంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను అధికారులతో మాట్లాడి వెను వెంటనే పరిష్కరించాలని ఆయనను కోరారు. ముఖ్యంగా వెల్దుర్తి మండల కేంద్రం నుండి మెదక్ వరకు 24 కిలోమీటర్ల డబుల్ రోడ్డును వెంటనే ప్రారంభించి పూర్తి చేయించే విధంగా కృషి చేయాలని ఎంపీ కి విన్నవించారు. ఇట్టి విషయంపై ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించారని, ఈనెల 11 తర్వాత మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ ముఖ్యమైన రోడ్డును పూర్తిచేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, మోహన్ రెడ్డి, కోదండ కృష్ణ గౌడ్, శాకారం శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, కమ్మరి శ్రావణ్, అరికల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పకు మహా వైభవ పడిపూజ



**వెల్దుర్తి ప్రజాజ్యోతి నవంబర్ 03**
వెల్దుర్తి మండల కేంద్రంలోని నెల్లూరు గ్రామంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 41 రోజులపాటు అయ్యప్ప దీక్ష చేపట్టిన పిట్ల ప్రణయ్ అనే కన్య స్వామి గృహంలో నిర్వహిస్తున్న అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమన్ని గురుస్వామి తలారి మల్లేష్ చేతులమీదుగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి అభిషేకాలు, భక్తి గీతాలు భజన కీర్తనల మధ్య గ్రామమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తలారి మల్లేష్ గురు స్వామి, రాజేష్ గురుస్వామి, నిత్యాన్నదాన ప్రభు ఆగం రవీందర్ గౌడ్ గురుస్వామి, లక్ష్మణ్ గురు స్వామి,మంగళపర్తి శ్రీనివాస్ గురుస్వామి, అల్లిపూర్ ప్రభాకర్ గురుస్వామి, శ్రీనివాస్ యాదవ్ స్వామి, రవితేజ ,పరమేశ్వర ,నరేష్ సింగ్,సదాశివ, నిరంజన్, రాజు ,సాయిగౌడ్ ,భాను, అంకిత్,సుధాకర్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు వినియోగదారుల సమస్యలన్నీ పరిష్కరించేలా చర్యలు

### జిల్లా వ్యాప్తంగా 102 వినతులు స్వీకరించిన విద్యుత్తు అధికారులు

### మెదక్‌లో వినతులు స్వీకరించిన విద్యుత్తు శాఖ ఎస్ఈ నారాయణ నాయక్

**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 3:** మెదక్ జిల్లాలో విద్యుత్తు వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు సోమవారం నిర్వహించిన విద్యుత్తు వినియోగదారుల సదస్సుకు మంచి స్పందన లభించిందని ఈ విషయంలో వినియోగదారుల సమస్యలన్నింటినీ పరిష్కరించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటా మని జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్? (ఎస్?ఈ) నారాయణ నాయక్? అన్నారు. విద్యుత్తు వినియోగదా రుల సమస్యలను పరిష్కరిం చేందుకు సోమవారం జిల్లాలోని ఎస్?ఈ కార్యాలయంతో పాటు డివిజనల్ ఇంజనీర్?, సబ్ డివిజనల్ కార్యాలయాల్లో నిర్వహించిన సదస్సులో జిల్లా వ్యాప్తంగా 102 ఫిర్యాదులు, అర్జీలను స్వీకరించినట్లు ఎస్?ఈ నారాయణ నాయక్? తెలిపారు. ఈ సందర్భంగా మెదక్? డివిజన్? పరిధిలో 16, సబ్? డివిజన్? పరిధిలో 28, పాపన్నపేటలో 20, తూప్రాన్?లో 23, రామాయంపేటలో 15 సంబంధిత అధికారులు తీసుకొని అందుకు తగిన పరిష్కారాన్ని వినియోగదారులకు సూచించి నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన



ఫిర్యాదుల్లో ఎక్కువగా ఇళ్ళపై విద్యుత్తు తీగలు ఉండటం, కేటగిరీల్లో మార్పులు, విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా ఉండటంతో పాటు విద్యుత్తు తీగలను మార్చాలని, మీటర్? రీడింగ్? తప్పుగా బిల్లులు వస్తున్నాయని, మీటర్లు కాలిపోయాయని ఫిర్యాదులు వచ్చాయని ఎస్?ఈ నారాయణ నాయక్ తెలిపారు. అలాగే ప్రభుత్వం నాయిబ్రాహ్మణులు, రజకులకు ఉచితంగా అందచేస్తున్న విద్యుత్తు విషయంలో సైతం ఫిర్యాదులు తీసుకున్నామని వివరించారు. విద్యుత్తు వినియోగదారుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులలో 15 ఫిర్యాదులను వెంటనే తమ సిబ్బంది పరిష్కరించారని తెలిపారు. అలాగే మిగిలిన అర్జీలు, ఫిర్యాదులు, సమస్యలను సైతం త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో విద్యుత్తు వినియోగదారులు సదస్సును వినియోగించుకోవడం జరిగిందని... ముమ్ముందు రోజుల్లో సైతం వినియోగ దారుల సౌకర్యం కోసం వారి సమస్యలను పరిష్కరిం చేందుకు సదస్సులను నిర్వహిం చడం జరుగుతుందని ఎస్?ఈ నారాయణ నాయక్? తెలిపారు. అలాగే జిల్లాలో గృహావసర విద్యుత్తుతో పాటు రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్తును అందించేందుకు తమ శాఖ అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్? ఇంఛార్జి డీఈ శ్రీనివాస్? విజయ్?, ఏడీఈ మోహన్? బాబు, ఎమ్?ఆర్?టీ డీఈ సోమేశ్వరరావు, విజిలెన్స్? డీఈ శ్రీనివాస్? రెడ్డి, మెదక్? టౌన్? ఏఈ నవీన్?, మెదక్ రూరల్? ఏఈ రాజ్?కుమార్?, చిన్నశంకరంపేట ఏఈ , సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 15 వ తేది స్పెషల్ లోకదలత్

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి భవాని చంద్ర

**సంగారెడ్డి , నవంబర్ 3, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి భవాని చంద్ర సోమవారం న్యాయవాదుల తో ఈ నెల 15 వ తేది నా స్పెషల్ లోకదలత్ సందర్భం గా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం నందు న్యాయమూర్తి మాట్లాడుతు,రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ




కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. మరియు న్యాయవాదులు అందరు సహకారం అందించి ఈ లోకదాలత్ నీ విజయవంతం చేయాలనీ, కక్షి దారులకు పెద్ద మొత్తంలో నష్టపరిహారం వచ్చేలా కేసులు పరిష్కరించుకోవాలని తేలిపారు.
ఈ సమావేశం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.జి.భవాని చంద్ర గారు ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి.సౌజన్య , జూనియర్ సివిల్ జడ్జిలు శ్రీమతి.ఆర్. అనిత , శ్రీమతి కె. ధన లక్ష్మి , శ్రీమతి దుర్గా రాణి ,బార్ ప్రెసిడెంట్ శ్రీ.విష్ణు వర్ధన్ రెడ్డి ,సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.